సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరితో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. కింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారులే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

హైడ్రో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో కదలికేదీ?

- ఆరు ఎనర్జీ సంస్థల్లో రెండు కంపెనీలు జంప్
- 5,600 నుంచి 3,200 మెగావాట్లకు పరిమితం
- 1,017 ఎకరాల భూసేకరణకు కసరత్తు

హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే సామెతను తలపిస్తోంది. వైసిపి హయాంలో జిల్లాకు ఆరు హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు 1,017 ఎకరాల విస్తీర్ణంలో 5,600 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పాదన చేయడానికి ముందుకు రావడం తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కూటమి సర్కారు ఏడాది పాలనలో ఆరింట్లో రెండు సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు జంకుతుండడం గమనార్హం. జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు బిజెపి నాయకుల దాడులు, దౌర్జన్యాలు, కేసుల నేపథ్యంలో జిల్లాకు పరిశ్రమలు రావడానికి పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. జిల్లాలోని ఆరు ఎనర్జీ సంస్థల్లో రెండు హైడ్రో పంప్డ్ స్టోరేజీ పరిశ్రమల యాజమాన్యాలు వెళ్లి పోగా, నాలుగు పరిశ్రమలు మాత్రమే 3,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యంతో ఏర్పాటు చేయడానికి సైతం మీనమేషాలు లెక్కిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలోని హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు బాలారిష్టాలను ఎదుర్కొంటున్నాయి. 2019-2024 వైసిపి సర్కారు హ యాంలో గండికోట రిజర్వాయర్, సోమశిల రిజర్వాయర్, పైడిపాలెం ఈస్ట్, పైడిపాలెం వెస్ట్ రిజర్వాయర్, వేంపల్లి మండల ప్రాంతాల్లో 1017 ఎకరాల విస్తీర్ణంలో 5,600 మెగావాట్ల సామ ర్థ్యంతో ఏర్పాటు చేయడానికి హైడ్రో పంప్డ్ స్టోరేజీ సంస్థలు ముందుకు రావడం అందరికీ తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో అధికారం చేతులు మారడంతో జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు బిజెపి నాయకుల దాడులు, దౌర్జన్యాలు, కేసుల కారణంగా ఆరు ఇంధన సంస్థల్లో రెండు సంస్థలు పరిశ్రమల ఏర్పాటు నుంచి వెనకడుగు వేయడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని కొండాపురం మండల పరిధిలో కె.బొమ్మేపల్లి సమీపంలో 41.99 ఎకరాల్లో 1,000 మెగావాట్ల సామర్థ్యంతో మరో 191.64 ఎకరాల్లో అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. పైడిపాలెం రిజర్వాయర్ పరిధిలోని ముద్దనూరు మండల పరిధిలోని మంగపట్నం, కొత్ర పాడు, సింహాద్రిపురం మండలంలోని పైడిపాలెం గ్రామంలో 466.27 ఎకరాల్లో 1,200 మెగావాట్ల సామర్థ్యంతో, మరో 317.14 ఎకరాల్లో 1,000 మెగావాట్ల సామర్థ్యంతో ఇండోసోల్ సోలార్ ప్రయివేటు లిమిటెడ్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. వీటితోపాటు గోపవరం మండల పరిధిలోని రాచాయపేట గ్రామ సమీపంలోని సోమశిల రిజర్వాయర్ వెన కజలాల ప్రాంతాల్లో షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ ప్రయివేటు లిమిటెడ్ 900 మెగావాట్ల సామర్థ్యం, వేంపల్లి మండలం వెలమ వారిపల్లి ప్రాంతాల్లో 1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యంతో ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.



ఆరు సంస్థల్లో.. నాలుగు సంస్థలే..!

కొండాపురం మండలం బొమ్మేపల్లి గ్రామంలో అదానీ సంస్థ హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటు వ్యవహారంలో జమ్మలమడుగుకు చెందిన ఇద్దరు రాష్ట్ర స్థాయి బిజెపి నాయకులు దాడులు, దౌర్జన్యాలు, కేసుల వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. జిల్లాలో ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆరు హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల్లో రెండు ప్రాజెక్టుల యాజమాన్యాలు వెనుకడుగు వేశాయనే వాదన వినిపిస్తోంది. ఫలితంగా జిల్లాలోని ఆరు హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల నుంచి 5,600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పాదన కావాల్సి ఉండగా, 3,200 మెగావాట్ల ఉత్పాదనకు పడిపోవడం గమనార్హం.

ఏళ్ల తరబడి డిపిఆర్ దశలోనే

జిల్లాలో అదానీ, షిరిడీసాయి, ఇండోసోల్ కంపెనీలు హైడ్రో పంప్డ్ స్టోరేజీ పరిశ్రమల ఏర్పాటు డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారీ ఏళ్ల తరబడి సాగుతోంది. జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన హైడ్రో పంప్డ్ స్టోరేజీ పరిశ్రమలన్నీ రెవెన్యూ, ఫారెస్ట్ భూముల్లో ఏర్పాటు చేయాల్సిన నేపథ్యంలో ఫారెస్ట్ భూముల సేకరణ ఆలస్యానికి కారణమని తెలుస్తోంది. హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులకు అనుమతి లభించడానికి కేంద్ర అటవీ పర్యావరణ శాఖ పరిధిలోని 11 డైరెక్టరేట్ల నుంచి అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలుస్తోంది.

కార్మికుల పిల్లలకూ తల్లికి వందనం వర్తింపజేయాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

ప్రజాశక్తి - కడప అర్బన్

తల్లికి వందనం, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఆప్కాస్, అంగన్వాడీ, మున్సిపల్, స్కీం వర్కర్లకు, కార్మికుల పిల్లలకు వర్తింపజేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ ఎదుట వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న అన్ని రకాల కార్మికుల సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని తెలిపారు. సమస్యలు పరిష్కారం చేయడంలో గత ప్రభుత్వాలు ఏ విధానాలు అమలు చేశాయో, ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా అవే విధానాలు అమలు చేస్తుందని విమర్శించారు. గతం ప్రభుత్వంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఆప్కాస్, అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు, అంగన్వాడీ, ఆశా, మున్సిపల్ అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎవరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కాకుండా ఉండేవి పేర్కొన్నారు. ఇప్పుడు అధికారంలో ఉండే పెద్దలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే రూ.25వేల వేతనం కన్నా తక్కువ ఎవరైతే తీసుకుంటున్నారో వారందరికీ మేం అధికారంలోకి వస్తానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు అందడం లేదని తెలిపారు. ప్రధానంగా అంగన్వాడీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, ఆయా కు రూ.7వేలు, టీచర్‌కు రూ.11,500 వేతనం మాత్రమే ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. వీరు కూడా ప్రభుత్వ పథకాలకు నోచుకోని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలలో మున్సిపల్‌లో పనిచేస్తున్న ఆప్కాస్ ఉద్యోగులకు ఎలాంటి సంక్షేమ పథకం అందడం లేదని తెలిపారు. సంక్షేమ పథకం కోసం దరఖాస్తు చేసుకుంటే అందులో మీరు ప్రభుత్వ ఉద్యోగులు అని ఆన్‌లైన్‌లోలో చూపిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలైన అమలు చేయండి లేకుంటే ప్రభుత్వ ఉద్యోగులు మాదిరి వేతనాలైనా ఇవ్వండి అని డిమాండ్ చేశారు. అధికారంలో లేనప్పుడు మాత్రం తాము అధికారంలోకి వస్తానే వీటన్నిటిని తొలగించి అందరికీ న్యాయం చేస్తామన్న పెద్దలు ఇప్పుడు మాట మారుస్తున్నారని విమర్శించారు.

ధర్నాలో సిఐటియు నాయకులు, కార్మికులు

ప్రభుత్వంలో మరో కీలకమైన వైద్యరంగంలో పనిచేస్తున్న ఆప్కాస్ కార్మికులకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వారికి కూడా ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. సోషల్ వెల్ఫేర్‌లో పనిచేసే ఆప్కాస్ కార్మికులకు వారి డిపార్ట్‌మెంట్ పేరులో మాత్రమే వెల్ఫేర్ ఉంది కానీ, వారి జీవితాల్లో మాత్రం వెల్ఫేర్ లేదన్నారు. హౌసింగ్ రంగం కావచ్చు, ఏ రంగంలో పనిచేసే కార్మికుల కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. అధికారం రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత మరొక మాట మాట్లాడడం నాయకులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. ఈ ధోరణిని మార్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.చంద్రారెడ్డి, పి. వెంకటసుబ్బయ్య, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.లక్ష్మీదేవి, బి. లక్ష్మీదేవి, వరలక్ష్మి, భాగ్యమ్మ, సావిత్రి, విజయ, విజయ కుమారి, జ్యోతి, కుసుమ కుమారీ, రేవతి, మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎస్. గోపి, జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు, బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు, మెడికల్ యూనియన్ నాయకులు మహేష్ ,పవన్, ఉదయ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కడప ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి

జగన్ అంటే నమ్మకం : ఎంపీ

ప్రజాశక్తి - కడప

వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అంటే నమ్మకం.... చంద్రబాబు అంటే మోసం అని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు సోమవారం నగరంలోని మేడా కన్వెన్షన్ హాల్‌లో వైసిపి కడప జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదిలికి వైఎస్ జగన్ వస్తే వైసీపీ నేతలపై రాళ్ళు వేయించి.. తిరిగి వారిపై కేసులు పెట్టారు అన్నారు. పోలీసుల వేధింపులతో వైసిపి కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడమే చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. కూటమి పాలనలో అప్పు తప్ప అభివృద్ధి లేదు ఏమీ లేదన్నారు. ఏ ఒక్క పథకం అమలు చేయలేదు అన్నారు.31 లక్షల మంది లబ్ధిదారులకు కోత విధించారు అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది పాలనలో అప్పు తప్ప పాలన , అభివృద్ధి లేదు అన్నారు. తల్లికి వందనం పథకంలో భారీగా కోతలు విధించారని పేర్కొన్నారు. పింఛను పథకంలో, తల్లికి వందనం పథకంలో లక్షలాది మంది లబ్ధిదారులకు మోసం చేసారు అని విమర్శించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, శెట్టిపల్లి రఘురామిరెడ్డి, కమలాపురం ఇన్‌ఛార్జి నరేన్ రెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామ సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కరస్పాండెంట్ రవిశంకర్, అత్యాధునిక ల్యాబ్

విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

- కరస్పాండెంట్ డాక్టర్ రవిశంకర్, చైర్మన్ సుధాకర్

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యమని జ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ రవిశంకర్, చైర్మన్ పలుకూరు సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం కడప రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న జ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో వారు మీడియాతో మాట్లాడారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు స్కూల్ ప్రారంభించామన్నారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని చెప్పారు. తల్లిదండ్రులపై ప్రేమ, గురువుల పట్ల గౌరవం, దైవం పట్ల నమ్మకం కలిగించి నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు. ఉన్నత విద్యను అందించి సమాజంలో గౌరవ స్థానంలో నిలబడేలా కృషి చేస్తామని చెప్పారు. ఒత్తిడి లేని విద్యను అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మార్కుల కంటే విద్యార్థులకు జ్ఞానం అందించేందుకు తమ ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు. చదవడం, రాయడం, మార్కులు రావడం కాదు విద్య రావాలని చెప్పారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. క్రీడల్లో ముఖ్యంగా కరాటే, కర్ర సాము, వాలీబాల్ విరామ సమయంలో నేర్పిస్తామని తెలిపారు. అత్యాధునిక సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ విద్యార్థులకు అందుబాటులో ఉంచామని చెప్పారు. బస్సు సౌకర్యం ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో నటుడు సూర్యతేజ, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామయ్య పాల్గొన్నారు.

యోగాంధ్రాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - కడప

గండికోట లోయ వద్ద ఈ నెల 18న నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ హాలులో అర్జీలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందని అన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా గండికోట లోయ వద్ద ఉదయం 6 గం నుండి 8 గం ల మధ్య నిర్వహించే యోగాంధ్రా కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

కెవి విద్యార్థులకు 'తల్లికి వందనం' కొనసాగించాలని వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు తల్లికి వందనం పథకం కొనసాగించాలని కె.వి స్కూల్ చిల్డ్రన్స్ పేరెంట్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఎల్ జితేంద్ర, కన్వీనర్లు శామ్సన్ అనిల్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెలఖలో లో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, జెసి అదితి సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో కేంద్రీయ విద్యాలయకు అమ్మఒడి వచ్చేదని, కెవిలో దాదాపు 200 మంది విద్యార్థులు అర్హులని, విద్యార్థులందరు స్థానికులేనని తెలిపారు. సాంకేతికపరమైన అడ్డంకులు తక్షణం తొలగించి దారిద్ర్యరేఖకు దిగువనున్న విద్యార్థులందరికీ తల్లికి వందనం అందజేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ జిల్లా విద్యాధికారి పిలిచి సమస్యను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కెవి రూట్ 3 కన్వీనర్ కె.జయ దుర్గా ప్రసాద్, గురు భాస్కర్, కొండారెడ్డి, జాఫర్, మునీంద్ర, స్టీఫెన్, త్రివేంద్ర, స్వాతి, ప్రసన్న, లక్ష్మీ, భారతి, రశ్మిక పాల్గొన్నారు. **రోడ్డు సౌకర్యం కల్పించాలని..** చెర్లోపల్లె లే అవుట్‌లో కనీసం రోడ్డు సౌకర్యమైన కల్పించాలని సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.చంద్రారెడ్డి, పి. వెంకట సుబ్బయ్య కోరారు. సోమవారం గ్రీవెన్స్‌లో జెసి అదితి సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పరిసర ప్రాంతాల్లో నివాసం ఉన్న నిరుపేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు 2009 సంవత్సరంలో అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు కనీసం 6 వీధులకు దారి సౌకర్యం కూడా లేకుండా పోయిందని తెలిపారు. దాదాపు 500 మందికి ఇంటి నిర్మాణం చేపట్టమని స్థలాలు కేటాయించిందన్నారు. అక్కడ ఇల్లు కట్టుకోవాలంటే ఒక యుద్ధమే చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హౌసింగ్ అధికారులు కానీ కార్పొరేషన్ అధికారులు చొరవ చేసి అక్కడ నివసిస్తున్న ప్రజానీకానికి కనీసం రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. **ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని..** పెండ్లిమర్రి మండలం పరిధిలో వెల్లటూరు రెవెన్యూ గ్రామం సర్వేనంబర్ 37-బిలో4.94 ఎకరాల ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల నుంచి సాధీనం చేసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ లో జెసి అదితి సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ వెల్లటూరు గ్రామంలో 4.94 ఎకరాల ప్రభుత్వ భూమిలో కబ్జాదారులు ఇళ్లస్థలాలకు ప్లాట్లు వేసి అమ్ముతున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. 2018 సంవత్సరం అప్పటి కడప ఆర్‌డిఒ కె.రామచంద్రారెడ్డి ఆ భూమిని పేదల ఇళ్ల స్థలాలుకు ఇవ్వాలని పెండ్లిమరి తహశీల్దార్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అప్పటి తహశీల్దార్ ప్రభుత్వ హెచ్చరిక బోర్డు వేశారని చెప్పారు. ఆ బోర్డును తొలగించి భూ కబ్జాదారులు ప్లాట్లు వేసి అమ్ముతున్న వారిపై చట్టపరమైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

అదనపు బాధ్యతలు తొలగించాలి

ప్రజాశక్తి కడప అర్బన్

జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టళ్లల్లో ఏళ్ల తరబడి వార్డెన్లు ఒక్కొక్కరికి రెండు, మూడు హాస్టళ్లకు ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తున్నారని అవారికి అదనపు హాస్టళ్ల బాధ్యత తొలగించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.రఘు, బండి జకరయ్య పేర్కొన్నారు. సోమవారం కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్‌లో పిల్లలు ఉండేటట్లు వార్డన్లు చూసుకోవాలని తెలిపారు. ంండు, మూడు హాస్టళ్లకు అదనంగా ఇవ్వడం ఏ ఒక్క హాస్టల్‌కూ న్యాయం చేయలేకపోతున్నారని పేర్కొన్నారు. వార్డెన్ ఎక్కడ ఉంటే అక్కడికే వెళ్లి పిల్లలు పోయి బయోమెట్రిక్ తీసుకున్న పరిస్థితి ఉందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అదనపు హాస్టల్ వార్డెన్ ఇన్‌ఛార్జి బాధ్యతలను తొలగించి నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని సంఘాలను ఏకం చేసి ఆందోళనకు సిద్ధం చేస్తామని హెచ్చరించారు.

కడపలో ఫ్యాషన్ టెక్నాలజీ కళాశాల

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలోని 'మాను' యూనివర్సిటీ క్యాంపస్‌లో సమన కళాశాల వారి ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్ సంబంధించిన బిఎస్‌సి కోర్సు 4 సంవత్సరాలు (8 సెమిస్టర్స్), డిప్లొమా 2 సంవత్సరాలు (4 సెమిస్టర్స్), సర్టిఫికెట్ కోర్సు ఒక సంవత్సరం (2 సెమిస్టర్స్), ప్రత్యేకంగా అన్ని రకాల సౌకర్యాలతో నూతన కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు సమన కళాశాల డైరెక్టర్ మహమ్మద్ ఇమ్రాన్, కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ వై. శివానాయక్ పేర్కొన్నారు. సోమవారం ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల క్యాంపస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కళాశాలలు గతంలో కేవలం పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైనవని పేర్కొన్నారు. జిల్లాలో మొదటి సారిగా ఇటువంటి కళాశాలలు వస్తున్నాయని తెలిపారు. ఉన్నత ఆశయాలతో కొత్తగా టెక్నాలజీ పొందాలని కోరుకొనే విద్యార్థిని విద్యార్థులకు ఇది ఒక గొప్ప అవకాశంగా భావించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో చదువుకుంటూ వృతి పరమైన సంపాదన కూడా చేసుకోవచ్చని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ స్కిల్ బేసడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం కూడా ఏర్పాటు చేసి కచ్చితంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత యాజమాన్యం వారు తీసుకుంటారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, విశాఖపట్నం, ఢిల్లీ లాంటి పెద్ద నగరాలలో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

ధర్నా చేస్తున్న యానాది రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు

ఎస్‌టి వర్గీకరణతోనే యానాదులకు న్యాయం

- రాష్ట్ర అధ్యక్షులు చిన్న పెంచలయ్య

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎస్‌టి వర్గీకరణతోనే యానాదులకు న్యాయం జరుగుతుందని యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు చిన్న పెంచలయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాకు జిల్లా అధ్యక్షులు నీలం సురేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు పది లక్షల మంది యానాదులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో గిరిజన తెగలు అత్యధిక జనాభాగా యానాదులు ఉన్నారని, గిరిజన జాతుల్లో జనాభాపరంగా మొదటి స్థానంలో ఉన్న యానాదులు నేటికీ అన్ని విధాల వెనుకబడి ఉన్నారని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడి ఉన్నారన్నారు. ఎస్‌సి వర్గీకరణ మాదిరిగానే ఎస్‌టి వర్గీకరణ చేసి యానాదులకు ఉద్యోగ, రిజర్వేషన్ పరంగా న్యాయం చేయాలని కోరారు. పేదరికంలో ఉన్న యానాదులు విద్య, ఉద్యోగ పోటీ లో ఇతర గిరిజన తెగల వారితో పోటీ పడలేక అన్ని విధాల నష్టపోతున్నారని అన్నారు. ఎస్‌టి వర్గీకరణ చేసి యానాదులకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలు వారికే చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు బాపట్ల బ్రహ్మయ్య, పొన్నూరు అంకమ్మరావు, మలికి చెంచయ్య, కొమరగిరి మాలాద్రి, మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్, శ్రీనివాసులు, మహిళా నాయ కులు సింబేటి ఉష, నీలం అంకమ్మ, పులి శివశంకర్, సుధాకర్, సికోలు బాలాజీ, మేకల వెంకటరమణ, కావలి రామ లక్ష్మయ్య, ఉమ్మడి బాల ఆంజనే యులు, ఉమ్మడి సుబ్రహ్మణ్యం, యానాది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట : గ్రామ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న సుధాకర్ తన విధి నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ సోమవారం టిడిపి మండల నాయకులు కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన లక్షలాది రూపాయలు విలువజేసే గ్రామ కంఠం, రోడ్లను సైతం ఆక్రమణదారులు కబ్జా చేసి ఆక్రమించుకుని రేకుల షెడ్ల నిర్మిస్తున్నా పంచాయతీ సెక్రెటరీ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని పేర్కొన్నారు. ఆయన అవినీతిపై గతంలో జిల్లా పంచాయతీ అధికారికి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఫిర్యాదు చేశామన్నారు. ఒంటిమిట్ట రామాలయం వెనుకవైపు ప్రధాన రహదారిపై ఉన్న లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నా కార్యదర్శి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు పామూరు సుబ్రహ్మణ్యం, నరసయ్య, మామిళ్ళ ఈశ్వరయ్య, రేవళ్ళ బలమునేయ్య, నరసింహులు, చాంద్‌బాషా ఉన్నారు.

ప్రభుత్వ పథకాల లబ్ధిని అందించాలి : డిసిసి

ప్రజాశక్తి - కడప : స్వచ్ఛభారత్ గ్రామీణ కార్యక్రమం సిబ్బందికి ప్రభుత్వ పథకాల లబ్ధిని అందించాలని డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.స్వచ్ఛ భారత్ (గ్రామీణ) కార్యక్రమంలో పనిచేస్తున్న శ్రామికుల కృషిని గుర్తించి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందించాలని ప్రభుత్వాలను కోరారు. స్వచ్ఛ భారత్ సిబ్బంది నెలవారీ స్థూల జీతం రూ.13,000 కాగా, అందులో నుంచి ఇఎస్ఐ, ఇపిఎఫ్ పోను వారికి రూ.11,342 మాత్రమే చేతికి వస్తోందన్నారు. నేటి పరిస్థితుల్లో జీవన వ్యయం రోజురోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ మొత్తంతో బతకటం చాలా కష్టంగా మారింది అని పేర్కొన్నారు. రూ.13000 జీతం తీసుకోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు సంబంధించి అనర్హులయ్యారన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు శ్రామికుల సేవలను గుర్తించి పథకాల ద్వారా వారికి పూర్తి రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

కడప, చిత్తూరు జట్ల ఘన విజయం

ప్రజాశక్తి - కడప : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ - 19 వన్డే క్రికెట్ టోర్నీలో భాగంగా సోమవారం వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో అనంతపురంపై కడప జట్టు 10 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు 43.4 ఓవర్లలో 130 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని వీరారెడ్డి 25 పరుగులు చేశాడు. కడప జట్టులోని నాగ కుల్లాయప్ప 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 131 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు 15.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 132 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ జట్టులోని రోహిత్ వర్మ 90 పరుగులు చేశాడు.

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన వేరొక మ్యాచ్‌లో కర్నూలు జట్టుపై 8 వికెట్ల తేడాతో చిత్తూరు జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు 21.4 ఓవర్లలో 81 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని భరద్వాజ్ 26, విఖ్యాత్ 24 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని ధనుష్ రెడ్డి అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. సాయి చరణ్ 2 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 82 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 15.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ జట్టులోని వరుణ్ 50 పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని మహిత్ ఒక వికెట్ తీసుకున్నాడు.

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

ప్రజాశక్తి- బద్వేలు

బద్వేలు మండల పరిధిలోని రాజుపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రాథమిక స్థాయి విద్యార్థులకు సోమవారం రాజుపాలెం గ్రామానికి చెందిన కల్లూరి చంద్రావతి, కల్లూరు వెంకటరమణ విద్యా సామగ్రి అందజేశారు. సోమవారం సాయంత్రం రాజుపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 55 మంది విద్యార్థులకు పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ కల్లూరు చంద్రావతి పలకలు, బలపాలు, పెన్సిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. . దాత చంద్రావతి మాట్లాడుతూ తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు ఉడతా భక్తిగా సాయం చేసేందుకే పిల్లలకు పలకలు పంపిణీ చేశానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాదన విజయకుమార్, బాలఓబన్న, జి.ఆంథోనీ, పట్టెం వెంకటసుబ్బారెడ్డి, జె.బ్యూలా సుజాత, సరస్వతి, ఎల్.వెంకటరెడ్డి, బి.థామస్, ఎన్.శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

తల్లికి వందనంపై విష ప్రచారం తగదు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకంపై వైసిపి నాయకులు విష ప్రచారం చేస్తున్నారని, వారి పాలనలో పిల్లలు ఎంతమంది ఉన్నా ఒక్కరికే అమ్మ ఒడి ఇచ్చారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం ద్వారా నగదు తల్లుల ఖాతాల్లో జమ చేశారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67. 27 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఈ పథకం ద్వారా నారా లోకేష్ జేబులోకి నగదు వెళ్లిందంటూ వైసిపి నాయకుల విష ప్రచారానికి లోకేష్ దీటుగా బదులిచ్చారని చెప్పారు. ఒకటవ తరగతి చేరే పిల్లల నుండి ఇంటర్ చేరే విద్యార్థులకు తల్లికి వందనం అందిస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి గెలిచిన అనంతరం పెన్షన్ పెంచి రూ.4 వేలకు రెండు నెలల పెన్షన్ కలిపి రూ.12 వేలు ఇచ్చింది. వైసిపి నేతలు మరిచారా అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంటే వైసిపి నాయకులకు మాటలు రావట్లేదన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం 42 లక్షల మంది పిల్లలకే అమ్మ ఒడి చేకూర్చి, ఎన్నో నిబంధనలు పెట్టి, కోతలతో కటాఫ్ చేసిందని, కూటమి ప్రభుత్వం 67 లక్షల మందికి లబ్ధి చేకూర్చిందని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు సౌకర్యం అమలవుతుందని, ఇప్పటికే దీపం పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై ఈనెల 23 నుంచి కార్యక్రమాలు నిర్వహించి, వైసిపిని ప్రజలచే చీ కొట్టిస్తామని హెచ్చరించారు. సమావేశంలో యువ నాయకులు శ్రావణ్, రాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

పొలంలో అరుదైన పుట్టగొడుగు..!

ప్రజాశక్తి - తొండూరు

మండలంలోని గోటూరులో ఓ రైతు పొలంలో అరుదైన పుట్ట గొడుగు (మష్రూమ్) కనిపించి స్థానికంగా చర్చనీయాంశమైంది. గంగాధర్ అనే రైతు తన పొలంలో ప్రకృతి సిద్ధంగా మొలిచిన ఈ పుట్ట గొడుగును తూకం వేయగా అక్షరాల 1.300 కేజీల బరువు ఉంది. ఈ పుట్టగొడుగును స్థానికంగా 'అల్లం పుట్టగొడుగు'గా పిలుస్తారని రైతు చెప్పారు. ఇది ఎలాంటి రసాయనాలు లేకుండా పూర్తిగా సహజంగా పెరిగిందన్నారు. ఇలాంటి పుట్టగొడుగులు చాలా అరుదుగా కనిపిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పుట్టగొడుగు ఆకర్షణగా మారింది. శాస్త్రీయంగా పరిశీలిస్తే, దీనిలో పోషక విలువలు అధికంగా ఉండే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

వెల్లుచెర్ల పశువైద్యాధికారిగా వాసా శ్రీనివాస

ప్రజాశక్తి - ముద్దనూరు

వెల్లుచెర్ల పశువైద్యాధికారిగా డాక్టర్ వాసా శ్రీనివాస సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ముద్దనూరులోని కొత్తపల్లి పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో వెల్లుచెర్లకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న పశువైద్యులు హిమబిందు జమ్మలమడుగులోని గుండెదెరువుకు వెళ్లారు. అనంతరం వాసా శ్రీనివాస మాట్లాడుతూ పాడి పరిశ్రమకు చేయూత నిచ్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పశు యజమానులు, పాడి రైతులకు అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ పశువులు, గొర్రెలు, మేకలకు సంబంధిత వ్యాధుల సకాలంలో వైద్య సేవలు అందిస్తామన్నారు.

ఖాజీపేట తహశీల్దార్‌గా రమణమ్మ

ప్రజాశక్తి - ఖాజీపేట

ఖాజీపేట తహశీల్దార్‌గా ఎవి రమణమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఒంటిమిట్ట నుంచి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన మహబూబ్ బాషా జమ్మలమడుగు ఆర్‌డిఒ కార్యాలయానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన రమణమ్మ మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా సాగేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

దువ్వూరు తహశీల్దార్‌గా సంజీవరెడ్డి

దువ్వూరు : దువ్వూరు తహశీల్దార్‌గా సంజీవరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న తహశీల్దార్ అక్బర్ బాషా జమ్మలమడుగు ఆర్‌డిఒ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

వేంపల్లె వ్యవసాయ అధికారిగా శివశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె మండల వ్యవసాయ అధికారిగా శివశంకర్‌రెడ్డిని జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ బదిలీల్లో ప్రొద్దుటూరు వ్యవసాయ అధికారిగా పని చేస్తున్న శివశంకర్‌రెడ్డి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేస్తున్న రాజేంద్ర ప్రసాద్ అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లారు. సోమవారం శివశంకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు వ్యవసాయ విస్తరణ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌రెడ్డి ఎఒను సత్కరించారు. ఉద్యాన శాఖ ఎఒగా రాఘవేంద్రరెడ్డి కూడా బాధ్యతలు చేపట్టారు. ఎఒగా రాఘవేంద్ర రెడ్డిని అధికారులు నియమించడంతో ఆయన కూడ బాధ్యతలు స్వీకరించారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలని వారు రైతులకు సూచించారు.

వేముల ఎఒగా ఓబులేసు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - వేముల

వేముల మండల వ్యవసాయ అధికారిగా ఓబులేసు నియమితులయ్యారు. గతంలో ఉన్న ఎఒ చెన్నారెడ్డి పులివెందులకు బదిలీ అయ్యారు. ఓబులేస్ పెండ్లిమర్రి నుంచి ఇక్కడికి వచ్చారు. వేముల, వేల్పుల గ్రామాల్లో అన్నదాత సుఖీభవ పథకం రైతులను పరిశీలించి రైతు సేవా కేంద్రం సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్నదాత సుఖీభవ, ఇకెవైసి త్వరితగిన పూర్తి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి 6,197 మంది రైతులు అర్హులుగా తెలిపారు. రైతులకు ఇబ్బందులు వచ్చినా తనకు చెబితే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విఎఎలు, విహెచ్‌ఎ సాయి ప్రసన్న, సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అధికారులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డివిజన్ పరిపాలన అధికారిగా గడ్డా అక్బర్ బాషా, ఆర్‌డిఒ కార్యాలయం తహశీల్దార్‌గా (కెఆర్‌ఆర్‌సి) డి.మహమ్మద్ బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్వర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆర్‌డిఒ సాయి శ్రీ, జిల్లాస్థాయి అధికారుల ఆదేశాల మేరకు పని చేస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

సబ్‌స్టేషన్‌లలో మరమ్మతులు చేస్తున్న సందర్భంగా మంగళవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఎఇ జగదీశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లయోలా డిగ్రీ కళాశాల పరిధిలోని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు. పట్టణంలోని 11 కెవి ఎఫ్‌ఓసి పరిధిలోని సుజాత సినిమా హాల్, బైపాస్ ప్రాంతాల్లో కూడా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు అంతరాయం ఉంటుందన్నారు.

క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు పట్టణంలోని క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలని టిడిపి నాయకులు, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిని కోరారు. నూతనంగా ప్రొద్దుటూరు కమిషనర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రవిచంద్రారెడ్డిని సోమవారం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా పట్టణంలోని సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పారిశుద్ధ్య, మురుగునీరు సమస్యలు ప్రజలను పీడిస్తున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి ప్రజలకు మంచి సేవలు అందించాలని కమిషనర్‌ను కోరారు. కౌన్సిలర్ కమాల్‌సాబ్ మాట్లాడుతూ కమిషనర్‌గా అనుభవం ఉన్న వ్యక్తి ప్రొద్దు టూరు మున్సిపల్ కమిషనర్‌గా రావడం సంతోషకరమన్నారు. సమస్యల పరిష్కారం పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ఖాజీపేట : ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి పెంపొందుతుందని కళాశాల కరస్పాండెంట్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సాహిత్య డిగ్రీ కళాశాలలో ఎన్‌సిఎస్ ప్రోగ్రాం అధికారి రవికల్యాణ్ ఆధ్వర్యంలో యోగా సాధన చేశారు. యోగా అలవాటు చేసుకోవాలని, మంచి ఫలితాలు ఉంటాయని సూచించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి - దువ్వూరు

మండల పరిధిలోని ఐ బయనపల్లె గ్రామానికి చెందిన బొందెల రాంబాబు(32) అనే రైతు సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. పొలం పనుల నిమిత్తం బోరు దగ్గరికి వెళ్లి మోటరు ఆన్ చేయడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. పక్కన ఉన్న రైతులు హుటాహుటిన నంద్యాల జిల్లా చాగలమర్రి ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయాడని తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

నవోదయ స్కూల్ స్థల పరిశీలన

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలో ఏర్పాటు కానున్న నవోదయ స్కూల్ నిర్మాణ స్థలాన్ని సోమవారం కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పరిశీలించారు. పలుగురాళ్లపల్లి రెవెన్యూ పొలం 1938 సర్వే నెంబర్‌లో నవోదయ స్కూలు ఏర్పాటుకు 30 ఎకరాల భూమిని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరిశీలించారు. అనంతరం తోట్లపల్లె పంచాయతీలో రూ.2కోట్ల 117 లక్షలతో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలను పరిశీలించారు. భోజనశాల, బాలుర వసతిగృహం, తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేసి పాఠశాలను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని శ్మశాన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ప్రహరీ, బోరు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అనంతరం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు. మఠం పిట్‌పర్సన్ శంకర్ బాలాజీ మఠం సంప్రదాయాలు, వేదమంత్రాలతో స్వాగతం పలికారు. సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, బద్వేల్ డివిజన్ రెవెన్యూ అధికారి చంద్రమోహన్, ఉపాధి, పంచాయతీ రాజ్, వివిధ శాఖల అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఎల్లటూరి సాంబశివారెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, ముడమల పోలిరెడ్డి, కానాల మల్లికార్జునరెడ్డి, పూజ శివయ్య యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు సన్నపురి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు శీలం నర్సింహులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవోదయ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

భూ ఆక్రమణలు అరికట్టకపోతే పోరాటం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలో ప్రధానంగా సోమిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న భూ ఆక్రమణలు అరికట్టకపోతే పేదలతో కలిసి భూపోరాటం చేయాల్సి వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమిరెడ్డిపల్లె పంచాయతీలో పేదలకు చెందాల్సిన అసైండ్ భూముల్లో ఇష్టానుసారంగా ఆక్రమణలు, అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులు పట్టాలు పొందికూడా ఏళ్ల గడుస్తున్నా భూముల సర్వే జరగలేదన్నారు. సర్వేకోసం ఎదురుచూస్తుంటే కబ్జాదారులు మాత్రం యథేచ్ఛగా భూములు ఆక్రమించుకుని సాగుచేసుకుంటూ నకిలీ రికార్డు ద్వారా ఆన్లైన్ చేసుకుని ప్రభుత్వ సాయాన్ని కూడా పొందుతున్నారని వివరించారు. ఇదంతా అధికారుల అవినీతి కారణంగానే జరుగుతోందని విమర్శించారు. మండలకేంద్రంలో వంకలు, దేవదాయ ఇతర భూముల్లో ఇష్టానుసారం ఆక్రమణలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఊగుతున్నారని తెలిపారు. మామూళ్ల మత్తు వదిలి నెలరోజుల్లో పేదలందరికీ భూములను సర్వే చేసి చూపించాలని, ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని భూములు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలతో కలిసి వచ్చే వారిని కలుపుకుని భూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు గోవింద్ స్వామి, హరి, ప్రసాద్, రమణ, భాస్కర్, నాగ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగేలా కృషి

ప్రజాశక్తి - చాపాడు

గతంలో పనిచేసిన ట్రాన్స్ కో అధికారుల వల్ల నష్టపోయిన రైతులకు తగు న్యాయం చేసేలా కృషి చేస్తామని ట్రాన్స్ కో అధికారి శ్రీకాంత్ తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇన్‌ఛార్జి ఎఇగా పనిచేసిన సాయి ప్రతాప్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ప్రజల నుండి సమస్యలను తెలుసుకునేందుకు సదస్సు ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 50 మంది రైతుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎఇ రామ భద్రయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మోసపోయిన రైతులకు న్యాయం చేయాలి

ట్రాన్స్ కో ఇన్‌ఛార్జి అసిస్టెంట్ ఇంజినీర్‌గా వ్యవహరించిన బి.సాయి ప్రసాద్ మండలానికి చెందిన రైతులను నమ్మించి తీవ్రంగా మోసం చేసి నగదు కాజేశాడని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చాపాటి రామ సుధాకర్‌రెడ్డి కోరారు. స్థానిక కార్యాలయంలో ట్రాన్స్ కో డిఇఇ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల నుండి ఫోన్ ఫే, నగదు ద్వారా హైటెక్ విధానంలో డబ్బులు వసూలు చేశాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి అధికారి ద్వారా మోసపోయి, నష్టపోయిన రైతుల పక్షాన పోరాడుతుందన్నారు. రైతులపై మళ్లీ భారం మోపకుండా ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి తగు న్యాయం చేయాలన్నారు.

డాక్టర్ వరుణ్ కుమార్‌రెడ్డి సేవకు గుర్తింపు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన పాలకమండలి సభ్యులుగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి నియమితులవ్వడం ఆయన వైద్య, సామాజిక రంగాల్లో చేసిన కృషికి గుర్తింపు అని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన పాలకమండలి సభ్యులుగా ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే అభినందించారు.

డాక్టర్ వరుణ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా సత్యకుమార్ ఉన్నారని, పాలకమండలి సభ్యులుగా ప్రొద్దుటూరుకు చెందిన డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి నియమితులవడం సంతోషకరమన్నారు. ప్రొద్దుటూరుకు వరుణ్ కుమార్‌రెడ్డి అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ స్థాయి పెరిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. విలువైన సూచనలు, సలహాలు ఇచ్చి వైద్య రంగాన్ని మరింత మెరుగుపడేలా కృషి చేయాలన్నారు. ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో ఈ పాలకమండలి సభ్యుడు పదవి చేపట్టిన తొలి వైద్యులు డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి అన్నారు. కరోనా సమయంలో తక్కువ ఖర్చుతో ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల కొండయ్య, కోశాధికారి భోగ గంగాధర్, సిపిఎస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ రవిశంకర్, అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన్, డాక్టర్ కూరపాటి శ్రీనివాసులురెడ్డి, ఆకేపాటి శివశంకర్ రెడ్డి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు కోట ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలపై తల్లిదండ్రులకు అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

మోడల్ పాఠశాలలకు తమ విద్యార్థులను పంపాలని తల్లిదండ్రులకు ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ అవగాహన కల్పించారు. మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లె, చియ్యపాడు దళితవాడ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప గ్రామాన ఉన్న పాఠశాలల్లో 3,4,5 తరగతులను విలీనం చేయడంతో పాఠశాలకు పంపడం లేదు. ఈనేపథ్యంలో ఎంఇఒలు ఆయా గ్రామాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు మోడల్ పాఠశాలల వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు అందుబాటులో ఉంటారని, కిలోమీటర్ దాటిన గ్రామాలకు విద్యార్థులకు రవాణా ఖర్చు కింద రూ.600 తల్లి ఖాతాలో జమవుతుందని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కెసి కాలువల అభివృద్ధికి పాటుపడతా..

ప్రజాశక్తి - ఖాజీపేట

కెసి ఆయకట్టు పరిధిలో కాలువలు అభివృద్ధికి పాటుపడతానని, పూడికతీత పనులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు చేరేలా చర్యలు తీసుకుంటానని కెసి కెనాల్ డి స్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు నంద్యాల సుబ్బయ్య యాదవ్ తెలిపారు. పత్తూరు ఆయకట్టు పరిధిలో సోమవారం ఆయన అభివృద్ధి పనులను ప్రారంభించారు. కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దుంపలగట్టు రవీంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

వేతనం పెంచాలని విఆర్‌ఎల వినతి

ప్రజాశక్తి - చక్రాయపేట

తహశీల్దార్‌కు వినతపత్రం అందజేస్తున్న విఆర్‌ఎలు

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విఆర్‌ఎలు జీతం పెంచాలని, ఉద్యోగోన్నతలు ఇవ్వాలని కోరారు. ఆ మేరకు సోమవారం వారు తహశీల్దార్ విజయకుమారికి వినతపత్రం అందజేశారు. చక్రాయపేట విఆర్‌ఎల మండల అధ్యక్షులు పెద్ద నారాయణ మాట్లాడుతూ విఆర్‌ఎలు ఉదయం నుండి సాయంకాలం వరకు అధికారులు చెప్పిన మేరకు ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తూ నిరంతరం పనిచేస్తున్నా.. వేతనం పెంచకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగోన్నతులు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండలంలోని విఆర్‌ఎలు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తా

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వైసిపి పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తానని సోషల్ మీడియా విభాగ కమిటీ కార్యదర్శి పవన్‌కుమార్ అన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మరోసారి తాను సోషల్ మీడియా విభాగ కమిటీ కార్యదర్శిగా నియమించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాతోపాటు నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి ప్రత్యేక చొరవ చూపుతానని పేర్కొనారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం గొప్పలు తప్ప, ప్రజలకు చేసిందేవీ లేదన్నారు. వైసిపి అధినేత వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. తనను నమ్మి మరింత బాధ్యతను ఇచ్చిన పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని వినతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమకు వర్తింపజేయాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు కోరారు. ఆ మేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి.నాగన్న ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డికి వినతిపత్రమిచ్చారు. జమ్మలమడుగు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి.నాగన్న, సహాయ కార్యదర్శి మైకేల్ మస్టర్ పాయింట్ వద్ద మాట్లాడుతూ జమ్మలమడుగు మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులకు తల్లికివందనం ఎవరికి కూడా అమలు కాలేదన్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా కంప్యూటర్లో చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ సిఐటియు అనుభంద కమిటీ సభ్యులు ప్రభావతి, బాల, చెన్నయ్య, సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కొంతకాలంగా పరిష్కారానికి నోచుకోనిమున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే తీర్చాలని సిఐటియు నాయకులు విజయ్‌కుమార్, మున్సిపల్ కార్మిక సంఘ కార్యదర్శి సాల్మన్ కోరారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మున్సిపల్ కార్మికులు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలు, దళితులు, మున్సిపల్ కార్మికులు, సెక్షన్ కార్మికులు తక్కువ జీతాలు తీసుకుంటున్నప్పటికీ వారికి సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదన్నారు. తల్లికి వందనం రాలేదన్నారు. ఉచిత మూడు సిలిండర్లని చెబుతూ కార్మికులకు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ పథకాలు ఇవ్వకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని వారు తెలిపారు. మున్సిపల్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చంటి, కోశాధికారి రాఘవేంద్ర, కమిటీ సభ్యులు గుర్రమ్మ, జాకోబు, రమాదేవి, శ్రీకాంత్, ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులు వెంకటేష్, బాలాజీ, గంగాధర్, శివ, పద్మ, మోహన్, కిరణ్, అశోక్ కార్మికులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు ఉరి : తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో ఉన్నత విద్యకు గతంలో వైసిపి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఉరి వేశాయాని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి విద్యార్థులకు మెరుగైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ స్థాయి ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో 2008లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్‌లను వైఎస్ఆర్ ప్రవేశ పెట్టారన్నారు. ప్రయివేటు, ఎయిడెడ్ కాలేజీలలో చదివే పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు వర్తించేవని చెప్పారు. ఈ పథకాల వల్ల కొన్ని లక్షల మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులతో ఉన్నత ఉద్యోగాలు పొంది, ఉన్నత ప్రమాణాలతో జీవిస్తున్నారని వివరించారు. వైసిపి తెచ్చిన జీవో 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు వర్తింపజేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. 2020లో కడపలో వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ ఫైనార్ట్స్ విశ్వవిద్యాలయం స్థాపించారని, కాని ఇప్పటివరకూ ఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి అనుమతి పొందలేదన్నారు. కోర్సు పూర్తయినప్పటికీ విద్యార్థులు సర్టిఫికెట్ పొందలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విశ్వ విద్యాలయ యాజమాన్యం ప్రత్యేకశ్రద్ధ పెట్టి వెంటనే ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి పొందాలని కోరారు.

జిల్లా రైతు విభాగం కార్యవర్గ సభ్యుడిగా కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - చక్రాయపేట

వైఎస్ఆర్ కడప జిల్లా పలు విభాగాల కమిటీలను వైసిపి కేంద్ర కమిటీ నియమించింది. ఇందులో భాగంగా చక్రాయపేట మండలానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఎల్ఎన్ కృష్ణారెడ్డిని నియమించింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం పాటుపడతానని తెలిపారు. రైతుల కష్టాలను, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి బలోపేతానికి కష్టపడి పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డికి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్‌రెడ్డికి, వైయస్ కొండారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కష్టపడేవారికి తప్పక న్యాయం

ప్రజాశక్తి - ఖాజీపేట

కష్టపడే వారికి పార్టీలో తప్పక న్యాయం జరుగుతుందని వైసిపి జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తిన సుబ్బరాయుడు యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పాటిమీదపల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బత్తిన సుబ్బరాయుడు యాదవ్‌ను ఆ పార్టీ జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. ఈ సందర్భంగా బత్తల సుబ్బరాయుడు యాదవ్ సోమవారం మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి తప్పక న్యాయం జరుగుతుందన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, స్థానిక నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

బత్తిన సుబ్బరాయుడు యాదవ్

జిల్లా యువజన విభాగంలో వేంపల్లె వాసికి చోటు

వేంపల్లె : వైసిపి ఆయా విభాగాలకు వేసిన కమిటిలో వేంపల్లె వాసికి చోటు లభించింది. వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లె ఎంపిటిసి పఠాన్ రహంతుల్లా ఖాన్‌ను వైసిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించారు. ఎంపిటిసి రహంతుల్లా ఖాన్ ఎనలేని సేవ చేయడంతో పార్టీ ఆయనను గుర్తించింది. ఈ సందర్భంగా రహంతుల్లా ఖాన్ మాట్లాడుతూ వైసిపి ప్రతిష్ట కోసం, పెద్దల ఆదేశాల ప్రకారం నిరంతరం కష్టించి పనిచేస్తానని తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ సిఎం జగన్‌రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమారెరెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాబా షరీఫ్, రాచినేని వేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ప్రొద్దుటూరు

O.S.No. 518/2020

గుళ్ళదుర్తి సీతారామిరెడ్డి @జి.సీతారామిరెడ్డి, S/o రామిరెడ్డి, వయస్సు 58 సం॥లు, R/o వసంతపేట, ప్రొద్దుటూరు (T&M) కడప జిల్లా. ...వాది

Vs

జింకా జై రమేష్, S/o లేట్ జింకా వెంకటరమణయ్య, వయస్సు 50 సం॥, వ్యాపారం R/o.D.No.26/168-2-3, మిట్టమిడ్డి వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...ప్రతివాది నెం.2

సమన్లు

పై నెంబరులోని వాది, 2వ ప్రతివాది అయిన నీ పైన మరియు మీ కుటుంబ సభ్యులపైన మీ తండ్రి గారైన జింకా వెంకట రమణయ్య ప్రామిసరీ నిమిత్తం. మీరు వారసులు అయినందున నీ పైన పై కోర్టు యందు దావా దాఖలు చేసి ఉన్నాడు. అట్టి దావా యందు నీకు ఆక్షేపణలు వున్నయెడల పై కోర్టు యందు 20.06.2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు హాజరు కావలెయును లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదా తేది: 20.06.2025

A. SUDARSHANA, B.A., B.L.,
Advocate,
PRODDATUR, Cell: 9949724810.

రాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No. 775/2022
I.P.No. 83/2014

చిట్టెపు చెన్నమ్మ, W/o లేట్ ఓబుల్ రెడ్డి, వి.ఎన్.పల్లె గ్రామం మరియు మండలం, కడప జిల్లా. ...పిటిషనరు

Vs

1.సంజామల జాఫర్ హుస్సేన్, S/o ఇబ్రహీం, బంగారు వ్యాపారం, డోర్‌నెం.18/174, శేషుగారివీధి, ప్రస్తుతం, డోర్‌నెం.24/673, వసంతపేట, ప్రొద్దుటూరు.
2. కసనూరు హుస్సేన్‌పీర్, S/o అబ్దుల్‌గఫార్, డోర్‌నెం.1/116, వెలవలి గ్రామం, రాజుపాలెం మండలం, కడప జిల్లా. మరియు ఇద్దరు ఇతరులు.

...1,2 రెస్పాండెంట్లు

1,2 రెస్పాండెంట్లకు నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు మీ పైన మరికొందరిపైన I.P.No. 83/2014 పిటిషన్ దాఖలు చేసి డిక్రీ పొంది అట్టి డిక్రీ మేరకు మీలో 1వ రెస్పాండెంటు 2,3 రెస్పాండెంట్లకు 26.08.2014 తేదీన 4941/2014 నెంబరు గల విక్రయ దస్తావేజు రద్దుపరచి వేలం వేయించి వేలంలో వచ్చిన మొత్తమును బాకీదారులకు దామాషా ప్రకారం ఏర్పాటు చేయుట కొరకు పిటిషన్ దాఖలు చేసినాడు. అట్టి పిటిషన్ యందు మీకు ఏదైనా ఆక్షేపణలు వున్న యెడల 08.07.2025వ తేదీన పగలు గం॥10.30 ని॥లకు పై తెలిపిన కోర్టులో హాజరై తెలుపుకొవలయును. లేనంతట మీ పరోక్షమున ఈ పిటిషన్ను తీర్మాణించబడును.

సి.సుదర్శన్ రెడ్డి
అడ్వకేట్,
ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD

O.S.NO.1240 OF 2024 IN I.A.NO. 232 OF 2024

BETWEEN:
O.Ram ...Plaintiff
AND
O. Laxman and others ...Defendants

To,
Nayanapalli Harish @ Sai Lalith S/o. Late Sri Nayanpalli Hemalatha, aged about: 57 years Occ: Housewife, R/o. 50-127/A, 5th Ward, Nagareddipalli, Cuddapaha. (Died as per LRS) ...Defendant no. 5

Please take notice that the above named petitioner has filed the above said petition for "SUIT FOR PARTITION AND SEPARATE POSSESSION ". The said O.S is posted to 30-06-2025 for the purpose of your appearance in the matter. Hence you are hereby requested to appear in person on **30.06.2025** at **10.30** A.M. before the above said court, otherwise the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

R.K ASSOCIATES
B. GANGADHAR RAO
NOUSHEEN FATHIMA
ADVOCATES
1-8-855/4/1, NALLAKUNTA, SRI RAM HYDERABAD, 500044.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, ప్రొద్దుటూరు

I.A.No.758/2020
O.S.No.518/2020

గుళ్ళదుర్తి సీతారామిరెడ్డి @జి.సీతారామిరెడ్డి, S/o రామిరెడ్డి, వయస్సు 58 సం॥లు, R/o వసంతపేట, ప్రొద్దుటూరు (T&M) కడప జిల్లా. ...పిటిషనర్/వాది

Vs

జింకా జై రమేష్,S/o లేట్ జింకా వెంకటరమణయ్య, వయస్సు 50 సం॥, వ్యాపారం R/o.D.No.26/168-2-3, మిట్టమిడ్డి వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.
...రెస్పాండెంట్ నెం.2/ప్రతివాది నెం.2

నోటీసు

పై నెంబరు పిటీషన్‌లోని పిటీషనరు దావా మొత్తం రాకోరి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి అటాచ్‌మెంట్‌కోరి పై I.A.ని నీ పైన మీ కుటుంబ సభ్యులపైన దాఖలు చేసి వున్నాడు. అట్టి పై I.A. నందు నీకు ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు యందు 20.06.2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు హాజరు కావలెయును లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

SCHEDULE

Kadapa District, Proddatur Sub District, Proddatur Municipality Area, Road Leads From Rameswaram to Bollavaram Inner Side, Ward No.26, Rameswaram Village Fields, Cover by Survay No.314 Pyki with an Extent of Ac. 0.6 1/4 cents or 0.025 Hectars in Tatal 9 1/4 cents and S.No. wich Remainings Site 3 1/4 Cents Towards. estern side Bounded By:
East: Site Belongs to Savitri, West: Zink Sheet House belongs to Mopuru Pedda Venkata Reddy, South: Public Road,
With in the Bounderies Remaining Site with an extent of 3 1/4 cents only with all esementery Rights.
Market Value : 20 Lakhs.

A. SUDARSHANA, B.A., B.L.,
Advocate,
PRODDATUR, Cell: 9949724810.

రాజశ్రీ 2 వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు కడప అట్ ప్రొద్దుటూరు

I.A.No.919/2024
I.A.No.920/2024
O.S.No.03/2018

గంగిరెడ్డి ఓబులమ్మ, W/o. G. నాగిరెడ్డి, వయసు 58 సం., R/o. D/o.3/276-B, వేంపల్లె-రోడ్, శ్రీరాములపేట, యర్రగుంట్ల-టౌన్ & మండలం, కడప-Dt.
...పిటిషనర్/వాది

V/s

D7- P. లక్ష్మీదేవి -died her L.Rs. R12 to R16
R12) P. ఓబుల సుబ్బారెడ్డి, S/o. Not known, వయసు 78 సం.
R13) P. విజయలక్ష్మి, D/o. P. ఓబుల సుబ్బారెడ్డి, వయసు 47 సం.
R14) P. శ్రీనివాస రెడ్డి, S/o. P. ఓబుల సుబ్బారెడ్డి, వయసు 45 సం.
R15) P. వాసుదేవ రెడ్డి, S/o. P. ఓబుల సుబ్బారెడ్డి, వయసు 42 సం.
R16) P.శివారెడ్డి, S/o. P. ఓబుల సుబ్బారెడ్డి, వయసు 40 సం. R/o. R12, 14, 15 & 16, రూకవారిపల్లె-vi, కడప-M, కడప- Dt.
...రెస్పాండెంట్స్

12, 14, 15 & 16 రెస్పాండెంట్స్‌కు నోటీసు

పిటిషనర్/వాది దావా షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తులు భాగాపరిష్కారం వగైరా కోరి పై నెంబరు దావాను 1 నుండి 5 ప్రతివాదుల పైన కోర్టులో దాఖలు చేసిఉన్నారు. దావా పెండింగ్ లో ఉండగానే పై నెంబరు దావా లోని 7 వ ప్రతివాది గతించినది. 12, 14, 15 & 16 వ రెస్పాండెంట్స్ అయిన మీరు 7 వ ప్రతివాదికి వారసులు కనుక మిమ్ములను దావాలో 12, 14, 15 & 16 వ ప్రతివాదులుగా చేర్చవలెనని కోరుచూ మరియు L.Rs adding పిటిషన్ దాఖలు చేయుటలో కలిగిన 47 రోజుల ఆలస్యం ను మన్నించమని కోరుచూ పైనెంబరు పిటిషన్ లు కోర్టులో దాఖలు చేసిఉన్నారు. ఈ విషయమై 12, 14, 15 & 16 వ రెస్పాండెంట్స్ అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు పైన తెలిపిన కోర్టు వారి యెదుట 04-07-2025 వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Court//

T. PEERAIAH, B.A.L., B.L.,
Advocate for Petitioner, PRODDATUR